క్లుప్తంగా

వైభవంగా శోభాయాత్ర



ముత్తారం: ముత్తారంలో విశ్వహిందూ పరిషత్ భజరంగదల్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి కాసర్లగడ్డ బస్టాండ్ వరకు శోభాయాత్ర జరిగింది. అయోధ్యలో రామ మందిరం పూర్తయి అక్కడ చేసిన పూజల అక్షింతలు ముత్తారానికి వచ్చిన సందర్భంగా ఈ శోభాయాత్ర నిర్వహించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. కమిటీ సభ్యులు కోటగిరి అంజి, శీలం రమేశ్, తిరుపతి, కిరణ్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన



కాల్వశ్రీరాంపూర్: జెడ్పీ హైస్కూల్లో 'నోబ్యాగ్ డే' సందర్భంగా విద్యార్థులు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. సమాజ రక్షణలో పోలీసులు నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాధ్యత గల పౌరులుగా ఎదగాలన్నారు. సీసీ కెమెరాల నిర్వహణ, నేరస్తుల కదలికలు, నేరస్తులపై దర్యాప్తు, ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్ నమోదు, షీటీంలు, హెల్ప్‌లైన్ నంబర్లు, లాకప్ గదులు, ఆయుధాల నిర్వహణ విషయాలపై కానిస్టేబుల్ రజినీ అవగాహన కల్పించారు. హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు సత్యప్రకాశ్, వెంకటేశ్, పురుషోత్తం, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి

జూలపల్లి: నగునూరులోని ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సమన్వయంతో యువతకు వృత్తి విద్యాకోర్సుల్లో ఇస్తున్న ఉచిత శిక్షణను వినియోగించుకోవాలని ఫౌండేషన్ వలంటీర్ గుంటి శంకర్ సూచించారు. మండలంలోని వడ్కాపూర్‌లో 18 నుంచి 35ఏళ్ల యువతకు వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణపై అవగాహన కల్పించారు. మహిళలకు హోం ఎయిడ్, టైలరింగ్, పురుషులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణతో పాటు, నివాస, ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఆసక్తి గల యువత 99594 16021 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పొదుపుపై అవగాహన పెంచుకోవాలి

పెద్దపల్లిరూరల్: మహిళలు పొదుపుపై కనీస అవగాహన పెంపొందించుకోవాలని మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ అరుణ అన్నారు. పెద్దపల్లిలో శనివారం ప్రధానమంత్రి కౌశల్ కేంద్రంలో విద్యార్థులకు పొదుపు, ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో ఆడపిల్లలపై చిన్నచూపు తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారితను సాధించే కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం చేపట్టిందన్నారు. లింగ వివక్ష, భ్రూణహత్యలు నేరమని, బాల్యవివాహాలు చట్టవిరుద్ధమన్నారు. ఇవి జరుగుతున్నట్లు గుర్తిస్తే హెల్ప్‌లైన్ నంబర్లు 181, 100, 1098, 14567, 155209 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. మేనేజర్ నరేశ్, సాయికుమార్, అశ్విని ఉన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత



సుల్తానాబాద్: పట్టణంలోని స్వప్నకాలనీ సాయిబాబా ఆలయం వద్ద రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. కాలనీవాసులు మున్సిపల్ వైస్‌చైర్మన్ బిరుదు సమత దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సొంత ఖర్చులతో 25 ట్రాక్టర్ల మొరం పోయించి ట్రాక్టర్ ద్వారా చదును చేయించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నాయకులు కృష్ణ ఉన్నారు.

ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన

ముత్తారం: మండలంలోని పారుపల్లి, శాలగుండ్లపల్లిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలపై శనివారం కళాకారులు ఆటపాటలతో చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలపై అవగాహన కల్పించారు. కళాకారులు ఇల్లందుల మల్లేశ్‌గౌడ్, బుర్ర శంకర్‌గౌడ్, కొండ్ర వెంకన్నగౌడ్, సలెంద్ర రాజన్న, గుండ్ల స్నేహలత, శ్రావణ్, రేణుక, శ్రీవల్లి, సరిత పాల్గొన్నారు.

సెన్సార్ బోర్డు సభ్యుడిగా శ్రీనివాస్

మంథని: రాష్ట్ర రీజినల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడిగా మంథనికి చెందిన బోగోజు శ్రీనివాస్‌ను నియమిస్తూ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ రీజినల్ ఆఫీసర్ కుమార్ ఉత్తర్వులు జారీ

ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



సుల్తానాబాద్: ఊరేగింపులో భక్తులు



సుల్తానాబాద్‌రూరల్: పూజల్లో ఎమ్మెల్యే



పాలకుర్తి: వేంనూర్ వేంకటేశ్వర ఆలయంలో..



ధర్మారం: గోపాల్‌రావుపేట ఆలయంలో..



గోదావరిఖనిటౌన్: పూజల్లో మనాలీ ఠాకూర్



కమాన్‌పూర్: ఆదివరాహస్వామి ఆలయంలో..



జూలపల్లి: ఆలయంలో పూజలు



జ్యోతినగర్: పూజల్లో పాల్గొన్న భక్తులు



కాల్వశ్రీరాంపూర్: ఉత్తర ద్వార దర్శనం..

సుల్తానాబాద్: ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేశారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్ వైకుంఠపురం వేంకటేశ్వరాలయంలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు.

జూలపల్లి: జూలపల్లిలోని శ్రీవేణుగోపాలస్వామి, కుమ్మరికుంట, వెంకట్రావుపల్లె గ్రామాల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు చేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని పలు ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కనుకుల, భూపతిపూర్, ఐతరాజుపల్లి, కాట్నపల్లి, చిన్నకల్వల గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు.

ధర్మారం: మండలంలో ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక శ్రీకోదండ రామాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ ఠాకూర్ స్వామివారికి పూజలు చేశారు.

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎలిగేడు: మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పాలకుర్తి: పాలకుర్తి శ్రీచెన్నకేశవస్వామి ఆలయం, బసంత్‌నగర్ శ్రీకోదండరామాలయం, స్టాఫ్‌కాలనీ బాలాజీ మందిర్, వేంనూర్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని శ్రీఆదివరాహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్

గోదావరిఖని: రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం స్థానిక బృందావన్‌గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పేద క్రిస్టియన్ కుటుంబాలకు అందేలా చూస్తామన్నారు. ప్రజాదర్బార్‌లో తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో



క్రిస్మస్ కానుక అందజేస్తున్న రాజ్‌ఠాకూర్

మేయర్ బంగి అనిల్‌కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, శంకర్‌నాయక్, పెద్దెల్లి తెజస్విని, అధికారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యాసంస్థలకు చెందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే విజయరమణారావు, విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, కజ్జపు భగవాన్, మంచాల సతీశ్, జావీద్, మధు, లింగమూర్తి, రమణారెడ్డి, భాస్కర్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంట్రాక్టర్లు..

పెద్దపల్లిరూరల్: ఎమ్మెల్యే విజయరమణారావును కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు శనివారం కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ నాయకులు కొమిరిశెట్టి కనుకయ్య, బయ్య కొమురయ్య, జంగ చక్రధర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, నాగేందర్, పర్వతాలు, జితేందర్ ఉన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



మంథని: పోటీలు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులు



పాలకుర్తి: నారు పంచుతున్న విద్యార్థులు

మంథని: మంథనిలోని అడవిసోమన్‌పల్లిలో వెలుగు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్‌తో పాటు పలు క్రీడలు నిర్వహించారు. అనంతరం బహుమతి అందజేశారు.

రైతులకు సత్కారం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులు శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సమీప గ్రామంలోని పంటపొలాల్లోకి వెళ్లి రైతులు చేస్తున్న సాగు, పంట వేసే విధానాలను తెలుసుకున్నారు. అనంతరం రైతులను సత్కరించారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక విఠల్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నేషనల్ కిసాన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. రైతుల వేషధారణతో విద్యార్థుల అలరించారు.



జ్యోతినగర్: రైతులను సత్కరిస్తున్న విద్యార్థులు

పొలంబాట పట్టిన విద్యార్థులు

పాలకుర్తి: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శనివారం బసంత్‌నగర్‌లోని ఆలీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పొలంబాట పట్టారు. సమీపంలోని ఓ రైతు పొలంలో వరినాటు వేస్తుండగా అక్కడకు వెళ్లారు. ట్రాక్టర్‌తో దున్నడం నుంచి మొదలు నాటు వేసే వరకు అన్ని పనులను స్థానిక కూలీలతో కలిసి నిర్వహించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



కాల్వశ్రీరాంపూర్: విగ్రహాల ఊరేగింపు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం గ్రామంలో శనివారం గరుడాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. విగ్రహాలను భక్తులు తలపై పెట్టుకుని ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక హుస్సేన్‌మియావాగులో జలాధివాసం చేశారు. రుత్వికులు అంబరీష్‌శర్మ కలశగణపతి పూజ, స్వస్తి పుణ్యవచనం, నవగ్రహ వాస్తు పూజ, యాగశాల ప్రవేశం, బద్రతో మండలి పూజ, హోమాలు నిర్వహించారు. సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మానస, ఆలయ కమిటీ చైర్మన్ ఓదెలు, ఉపసర్పంచ్ తిరుపతి, నాయకులు సీను, కృష్ణమూర్తి, యాదగిరి, వేమారెడ్డి, రమేశ్, రాజన్న, సంపత్ పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

ఓదెల: తహసీల్దార్ కార్యాలయంలో క్రైస్తవులకు జెడ్పీటీసీ గంట రాములుయాదవ్, తహసీల్దార్ యాకన్న శనివారం కానుకలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని 150 మందికి కానుకలు అందజేశారు.

బిల్లులు రావడం లేదని సర్పంచ్ నిరసన

ముత్తారం: తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రావడం లేదని మండలంలోని ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేశ్ శనివారం ముత్తారంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చేసిన పనులకు సుమారు రూ.10లక్షలకు గాను పంచాయతీ అకౌంట్‌లో రూ.6లక్షలు ఉన్న బిల్లులు ఇవ్వడానికి కార్యదర్శి, ఎంపీవో, ఎంపీడీవో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌ను వివరణ కోరగా పంచాయతీ కార్యాలయానికి వెళ్లి విచారణ చేసిన అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.

పీవీ నరసింహారావుకు నివాళి

మంథని: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళి అర్పించారు. మంథనిలో పీవీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, ఎంపీపీ కొండ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లాఅధికార ప్రతినిధి సతీశ్, మున్సిపల్ కౌన్సిలర్ రమాదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్, వైస్‌చైర్మన్ కుమార్ ఉన్నారు.

ముత్తారం: ముత్తారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నివాళి అర్పించారు. సర్పంచ్ తూటి రజిత, నాయకులు శ్రీను, సమ్మయ్య, విజయ్, గోపి, సత్యనారాయణ, రాజిరెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

మహనీయుల జాతరను జయప్రదం చేయండి

జ్యోతినగర్: మహారాష్ట్రలోని సిరోంచలో 24, 25న జరగనున్న పూలే, సాహు, అంబేద్కర్ మహనీయుల జాతరను జయప్రదం చేయాలని సమతా సైనికదళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లో పెద్దపల్లి జిల్లా నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతరకు సుమారు పదివేలకు పైగా అంబేద్కర్ వాదులు హాజరవుతారని, రాష్ట్రం నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. పెద్దపల్లి జిల్లా సమతా సైనికదళ్ నాయకులు విశ్వనాథ్, రాజు, ఆనంద్, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లొమా చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. శుక్ర, శనివారాల్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని కళాశాల అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 2, 3వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి అభినందించారు. ప్రిన్సిపాల్ మణిగణేశ్, వంశీ, షఫీ, వెంకటేశ్ ఉన్నారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నేతల ఆస్తులపై సీబీఐ విచారణ జరిపించాలి

గోదావరిఖని: గుర్తింపు కార్మిక సంఘంగా నాయకత్వంలో ఉండి రూ.కోట్లు సంపాదించిన నాయకుల ఆస్తులపై సీబీఐ విచారణ జరిపించాలని సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు వీరయ్య డిమాండ్ చేశారు. శనివారం జీడీకే-11గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో మాట్లాడారు. కార్మికుల చైతన్యమైన తీర్పు కోరుకుంటామే తప్ప వారిని ప్రలోభాలకు గురిచేసి అవిజ్ఞానం వైపు నడిపించబోమన్నారు. సింగరేణి ఆస్పత్రుల్లో నాణ్యమైన మందులు ఇవ్వడం లేదన్నారు. సీఐటీయూ గెలిచిన తర్వాత వైద్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి నాణ్యమైన వైద్య పరికరాలు, మందులు అందించడానికి కృషి చేస్తామన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు తుమ్మల రాజారెడ్డి, కుమారస్వామి, నామని భిక్షపతి, అసరి మహేశ్, అరెపల్లి రాజమౌళి, గజేంద్ర, రఘువరన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని సమస్యలపై సీఐటీయూ పోరాటం చేస్తుంది

గోదావరిఖని: సీఐటీయూ అన్ని సమస్యలపై పోరాటం చేస్తుందని సీఐటీయూ ఆలిండియా ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని కోలిండియా కార్మికులకు అమలవుతున్న పెర్క్‌పై ఇన్‌కంటాక్స్ మాఫీ సింగరేణిలో అమలు కావడం లేదన్నారు. సింగరేణి రక్షణ కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ పోరాటం చేసిందన్నారు. కార్మికులు విజ్ఞతతో ఆలోచించి సీఐటీయూ ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నాయకులు తుమ్మల రాజారెడ్డి, వేల్పుల కుమారస్వామి, భిక్షపతి, మహేశ్, రాజమౌళి పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం



పాపారావును సన్మానిస్తున్న జీఎం శ్రీనివాస్



లొట్టి శ్రీనివాస్ దంపతులకు సన్మానం

గోదావరిఖని: సంస్థ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉత్తమ ఉద్యోగులను శనివారం సన్మానించారు. ఆర్జీ-1 ఏరియాలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన వారిని జీఎం చింతల శ్రీనివాస్ శాలువాతో సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. అలాగే ఆర్జీ-2 ఏరియాలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన వారిని జీఎం ఎల్వీ సూర్యనారాయణ సన్మానించి జ్ఞాపిక బహూకరించారు.

కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాడుతుంది

గోదావరిఖని: అధికారంలో ఉన్నా.. లేకపోయినా ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాడుతుందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ 44 కార్మిక చట్టాలను మార్చి నాలుగుకోడ్‌లుగా చేసిందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్రం కంకణం కట్టుకుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి గెలపించాలని కోరారు. నాయకులు స్వామి, ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలరాజు

సీఐటీయూని ఆదరించండి



మాట్లాడుతున్న నరసింహారావు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి గుర్తింపు కకార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూను ఆదరించాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు కోరారు. శనివారం ఆర్జీ-2 ఏరియాలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై 12 గ్యారంటీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశామని, వాటి అమలు కోసం పోరాడుతామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్య క్రమంలో సీఐటీయూ ఆర్జీ-2డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాయకులు ముత్యంరావు, ఉల్లి మొగిలి, సంతోష్‌కుమార్, వెంకన్న, భూమయ్య, వెంకటేశ్వర్లు, విజయ్, వినయ్, శ్రావణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనే ధ్యేయం

గోదావరిఖని: హక్కుల సాధనే ధ్యేయంగా ఏఐటీయూసీ పోరాటం చేస్తోందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ, మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. శనివారం ఆర్జీవన్ ఏరియా జీడీకే-2వ గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడేదే నిజమైన కార్మిక సంఘమన్నారు. కేవలం అధికార పార్టీని, అధికారులను నమ్ముకుని పని చేయడమంటే ట్రేడ్ యూనియన్ పద్ధతులకు వ్యతిరేకమని పేర్కొన్నారు. కార్మికుల రక్షణ, సంక్షేమం కోసం 44చట్టాలను సాధించుకుంటే పెట్టుబడి దారీ అనుకూల పాలక వర్గాలు వాటిని రూపుమాపే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. నాయకులు కె.స్వామి, రంగు శ్రీనివాస్, మాదన మహేశ్, ఎస్.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు కార్మికులు యూనియన్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.



యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

కుక్కలు, కోతుల బెడద తీర్చండి

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుక్కలు, కోతుల బెడద తీర్చాలని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య (డీవైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు కొంటు సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కుక్కలు, కోతుల తీవ్రంగా పెరిగిందని, బాటసారులు, వాహనదారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. నాయకులు చంద్రగిరి, కృష్ణకుమార్, సురేశ్, అట్ల శివకుమార్, అంబాల శంకర్ ఉన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి వార్షికోత్సవంలో భాగంగా అయ్యప్ప భక్తులు భారీ ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. నీరుకుల్ల రోడ్డు నుంచి ఎంపీడీవో కార్యాలయం మీదుగా కాల్వశ్రీరాంపూర్ రోడ్డు వరకు వచ్చి పోలీస్‌స్టేషన్ మీదుగా పాత జెండా వరకు ర్యాలీ తీశారు. అనంతరం చెరువులో జలక్రీడ నిర్వహించారు.